
విజయానికై అడుగులు: వినుకొండలో నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన అభిమానులు


అభిమానసంద్రం: వినుకొండలో బ్రహ్మన్న నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన అశేష జన సందోహంతో శివయ్యస్తూపం సెంటర్


అక్కచెల్లెమ్మల అభయం: ఎమ్మెల్యే బొల్లాకు అభివాదం తెలియజేస్తున్న మహిళలు


వీచేది ఫ్యానుగాలే: ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు


అమ్మతోడురాగా: గుంటూరులోని నివాసం నుంచి తన తల్లితో కలిసి చిలకలూరిపేటకు నామినేషన్‌కి బయలుదేరిన ఎమ్మెల్యే అభ్యర్థి కావటి


మేమంతా తోడుగా: చిలకలూరిపేట పట్టణంలోని ప్రధాన రహదారిలో పెద్ద ఎత్తున సాగిన బైక్ ర్యాలీ


తీన్‌మార్: నామినేషన్ కార్యక్రమంలో అందర్నీ ఆకట్టుకున్న తీన్‌మార్ మేళతాళాలు


కూటమి గుబులుయ్యేలా: బైక్‌పై ఈలవేస్తూ నామినేషన్ కార్యక్రమంలో సందడి చేసిన మహిళ

క్లుప్తంగా

ఏడు స్థానాలను స్వీప్ చేయబోతున్నాం

నరసరావుపేట రూరల్: రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు స్థానాల్లో వైఎస్సార్‌సీపీ ఘనవిజయం సాధించి స్వీప్ చేయబోతుందని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అభ్యర్థి ఏ.అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. మండలంలోని లింగంగుంట్లలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలోని సాయిబాబా ఆలయంలో ఇరువురు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు ఎన్నికల తేదీ మే 13 కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. పల్నాడు జిల్లాలో విశేషస్పందన ప్రజల నుంచి వస్తుందన్నారు. సోమవారం పార్లమెంట్ పరిధిలోని పెదకూరపాడు, చిలకలూరిపేట, మాచర్ల, వినుకొండ నియోజకవర్గాల అసెంబ్లీ అభ్యర్థులు వేలాది మంది ప్రజలతో నామినేషన్లు దాఖలు చేసినట్టు తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని ఏడుగురు శాసనసభ్యులు అత్యధిక మెజార్టీలతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అనేక ప్రాంతాల్లో జెండా ఎత్తేసిందని, ఓటమికి ఆ పార్టీ నాయకులు ఇప్పటికే మానసికంగా సిద్ధమయ్యారని చెప్పారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న లింగంగుంట్ల భూముల సమస్యను పరిష్కరించిన సిఎం జగన్‌కు గ్రామప్రజలు రుణపడి ఉన్నారని తెలిపారు. భూములపై హక్కులు లేకపోవడంతో గ్రామ ప్రజలు దశాబ్దాలుగా తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. ప్రభుత్వం చొరవతో వేలాది మంది రైతులకు మేలు జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరెడ్డి, డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కామిరెడ్డి నాగిరెడ్డి, యన్నం రవీంద్రారెడ్డి, పొన్నపాటి విజయకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులను గెలిపించండి

నరసరావుపేట: ప్రజల సంక్షేమం కోసం తపించే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి డాక్టర్ సుష్మితారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం పట్టణంలోని రెడ్డినగర్‌లో పర్యటించారు. డాక్టర్ పి.అనిల్ కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలకు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.

గణపవరంలో దేవాలయానికి శంకుస్థాపన



నాదెండ్ల: గణపవరం కుప్పగంజివాగు సమీపంలో 25 సెంట్ల విస్తీర్ణంలో శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. సుమారు రూ.2.5 కోట్లతో నిర్మించనున్న ఆలయాన్ని గుంటూరు యశస్వీ హాస్పటల్స్ వైద్యులు ప్రసన్న యశస్వి, రమణ యశస్వి దంపతులు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితులు ధనకుధరం సీతారామానుజాచార్య స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం 10.58 నిమిషాలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. త్వరలో ఆలయ నిర్మాణం పనులు చేపడతామని దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. గణపవరంతో పాటు ఇతర పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

సత్తాచాటిన పదవ తరగతి విద్యార్థులు

శావల్యాపురం: మండలంలోని ఐదు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదోవ తరగతి పరీక్షల్లో 260 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 239 మంది ఉత్తీర్ణత సాధించి 91.92 శాతం విజయం సాధించినట్లు ఎంఈవో పుసులూరి లలితాకుమారి సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఏంఈవో మాట్లాడుతూ మండలంలోని వేల్పూరు జడ్పీ ఉన్నత పాఠశాల్లో విద్యార్థి పోత్తూరి భువన సాయి సుభాష్ 588 మార్కులు సాధించి పల్నాడు జిల్లా జడ్పీ ఉన్నత పాఠశాలల స్థాయిలో ద్వీతీయ స్థానం సాధించినాడు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. ఇదే పాఠశాలకు చెందిన మానం హేమాంత్ సాయి కృష్ణ 587 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో తృతీయ స్థానం, మండల స్థాన ద్వితీయ స్థానం సాధించాడు. శావల్యాపురం హైస్కూలు విద్యార్థి కన్నెదారి వెంకట కళ్యాణ్ 582 మార్కులు మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించినాడు.

నరసరావుపేట పరిధిలో...

నరసరావుపేట రూరల్: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. కాకాని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల నుంచి 40మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 36 మంది ప్రథమ శ్రేణి, ముగ్గురు ద్వితీయ శ్రేణి, ఒకరు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 550పైగా మార్కులను ముగ్గురు సాధించారు. వీరిలో జూపూడి లక్ష్మీప్రసన్న 576 మార్కులు, వేమవరపు యమున 569 మార్కులు, సోమా యాదవ్ 562 మార్కులు సాధించాడు. లింగంగుంట్ల శంకరభారతీపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు పొట్టి నాగార్జున గుప్తా 576 మార్కులు, గోపిశెట్టి ఉజ్వల 573 మార్కులు, దగ్గుల అజయ్ కుమార్‌రెడ్డి 565 మార్కులు సాధించారు.

వినుకొండలో...

వినుకొండ టౌన్: పదవ తరగతి పరీక్షా ఫలితాలు సోమవారం విడుదల కాగా తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు 100కు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని చీకటీగలపాలెం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి. విజయలక్ష్మి తెలియచేశారు. తమ పాఠశాలకు చెందిన ఎం. భాను ప్రసన్న 600మార్కులకు 590 మార్కులతో ప్రథమ స్థానంలో ఉండగా, సిహెచ్ పావని 586 మార్కులు, టి. పూజిత 584 మార్కులు, ఎం మానస 578 మార్కులు సాధించారన్నారు. అలాగే మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, ఎంఈఓ సయ్యద్ జఫ్రుల్లా పేర్కొన్నారు. ఏపి మోడల్ స్కూల్ చీకటీగలపాలెం పాఠశాల విద్యార్థులు 100కు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, 590 మార్కులతో ఎం. భాను ప్రసన్న ప్రథమ స్థాయిలో నిలిచిందన్నారు. అదేవిధంగా వినుకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాల నందు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా 532 మార్కులతో బి. జాస్మిన్, ఎపిటిడబ్ల్యూఆర్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థులు 96 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

ఈపూరులో...

ఈపూరు: రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. మండలంలోని ఇనిమెళ్ల, ముప్పాళ్ల, ఈపూరు, బొగ్గరం, కొచ్చర్ల, కొండ్రముట్ల జడ్పీహెచ్ పాఠశాలలు, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీలో మొత్తం 479 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 411మంది ఉత్తీర్ణత సాధించారు. ఇనిమెళ్ల పాఠశాలలో 57 మంది విద్యార్థులకు గాను 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ముప్పాళ్ల పాఠశాలలో 69 మందికి గాను 66 మంది, ఈపూరు పాఠశాలలో 106 మందికిగాను 73 మంది, బొగ్గరం పాఠశాలలో 50 మందికి గాను 47 మంది, కొచ్చర్లలో 43 మందికి గాను 38 మంది, కొండ్రముట్ల పాఠశాలలో 42 మందికి గాను 37 మంది ఉత్తీర్ణత పొందారు. ఏపీ మోడల్ స్కూల్లో 75 మందికి గాను 71 మంది, కేజీబీవీలో 37 మందికి గాను 31 మంది ఉత్తీర్ణత సాధించారు.


చిరుమామిళ్లలో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం సుందరరావు



వినుకొండలో విద్యార్థులను, హెచ్‌ఎంలను సత్కరిస్తున్న ఎంఈవో జఫ్రుల్లా

యడ్లపాడులో...

యడ్లపాడు: విద్యాశాఖ సోమవారం ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో యడ్లపాడు మండలం 85.77 శాతం ఉత్తీర్ణతను సాధించింది. మండలంలో 14 ఉన్నత పాఠశాలల్లో జెడ్పీ హైస్కూల్స్ 9, ఎయిడెడ్ 1, ఏపీ గురుకుల పాఠశాల 1, మూడు ప్రైవేటు స్కూల్స్ ఉన్నాయి. 2023–24 ఏడాది వార్షిక పరీక్షలకు మండలానికి చెందిన 548 మంది విద్యార్థులు హాజరుకాగా, వీరిలో 470 మంది ఉత్తీర్ణులై 85.77శాతం నమోదైంది. ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో యడ్లపాడు మండల టాపర్లుగా నిలిచిన ముగ్గురిలో లింగారావుపాలెం జెడ్పీహైస్కూల్ విద్యార్థులు ఇద్దరు ఉండటం విశేషం. వారిలో సయ్యద్ జావేద్ 580, గాండ్ల సుశాంత్ 574, మూడోవది జగ్గాపురం జెడ్పీహైస్కూల్ విద్యార్థిని టి లక్ష్మిప్రియ 568 మార్కుల్ని సాధించారు. ఇకప్రైవేటు స్కూల్స్‌లో యడ్లపాడు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ విద్యార్థులు ముత్తవరపు అరుణ కిరణ్ 587, పల్లపు వైష్ణవి 586, కర్రి లక్ష్మీలహరీ 580 మార్కుల్ని, సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు రేవతి 587, ప్రమిద 586 మార్కుల్ని సాధించారు.

బొల్లాపల్లిలో.

బొల్లాపల్లి: సోమవారం వెలువడిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మండలంలో 77.28 శాతం నమోదైందని, నాలుగు జడ్పీఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్‌కు చెందిన 383 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా వీరిలో 296 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ 2 కె.పార్వతి తెలిపారు. వీరిలో 500 మార్కులు కు పైగా సాధించిన విద్యార్థులు అధికంగా ఉన్నారు. వెల్లటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారు. వీరు గోవాడ రామనాథ్ భరద్వాజ్ 571, బీమిశెట్టి జస్వంత్ 570 మార్కులతో, మోడల్ స్కూల్‌కు చెందిన ఎస్‌కె అమీనా బేగం 556 అశ్విత 553 మార్కులుతో ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనపరచారని ఎంఈఓ 2 అభినందించారు.


షేక్ హుస్సేన్‌బి, గాయత్రీ సంజీవని, కె.వెంకటేష్, వై మోహన్‌వెంకటతేజ, ఏ.రాజు, సయ్యద్ జావేద్, గాండ్ల సుశాంత్
డి.వెంకట దీపిక, ఎం. భవ్యశ్రీ, సిహెచ్. వెంకట అవినాష్, రామనాథ భరద్వాజ్, బీమిశెట్టి జస్వంత్, ఎస్‌కె అమీనా బేగం, భాను ప్రసన్న
పావని, పూజిత, మానస, భువన సాయి, హేమంత్ సాయి కృష్ణ, వెంకట కళ్యాణ్, కార్తీక్‌రెడ్డి


గణపవరం జెడ్పీ హైస్కూలులో కార్తీక్ రెడ్డికి స్వీట్లు తినిపిస్తున్న ఉపాధ్యాయులు

రొంపిచర్లలో....

రొంపిచర్ల: మండలంలో గత నెల మార్చిలో జరిగిన పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో 89.80 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికార్లు సోమవారం తెలిపారు. మండలంలో వి.రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన డి. వెంకట దీపిక 600 మార్కులకు గాను 583 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. అదే విధంగా ఆ పాఠశాలకు చెందిన ఎం.భవ్యశ్రీ 582 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో, సి హెచ్. వెంకట అవినాష్ 580 మార్కులు సాధించి మండల స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. వి.రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్‌లో 83 మంది విద్యార్థులకు గాను 83 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై నూరు శాతం ఉత్తీర్ణత సాధించటం జరిగిందన్నారు.

మరోసారి సత్తాచాటిన చిరుమామిళ్ళ నడికట్టు రామిరెడ్డి జెడ్పీ హైస్కూలు

నాదెండ్ల: చిరుమామిళ్ళ నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటింది. 2008లో పదో తరగతితో ప్రారంభమైన ఈ పాఠశాలలో ఇప్పటి వరకూ ఆరుసార్లు నూరు శాతం ఫలితాలు సాధించింది. ఈ ఏడాది 61 మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పరీక్షకు హాజరుకాగా, నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 550 మార్కులకు పైగా 9 మంది, 500కు పైగా 35 మంది సాధించారు. అందరూ విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులైనట్లు హెచ్‌ఎం ఎం సుందరరావు తెలిపారు.

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేటటౌన్: పదో పరీక్ష ఫలితాలలో రూరల్ మండలం 81.15 శాతం ఉత్తీర్ణతను సాధించింది. ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలు 13 ఉండగా ఆయా పాఠశాలల నుంచి 939 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 762 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణులైన వారిలో అత్యధికంగా 500 పైగా మార్కులు సాధించిన వారు ఎక్కువగా ఉన్నారు. మండలంలోని పసుమర్రు గ్రామంలోని శ్రీమద్ది కామయ్య జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని షేక్ అఫ్రోజన 573 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. బొప్పూడి గ్రామ జెడ్పీ హైస్కూల్ విద్యార్థి షేక్ షబ్బీర్, అలాగే పట్టణంలోని పండరీపురంలోని ఎంపీఎల్‌హెచ్ఎస్ బీఆర్‌ఐజీ విద్యార్థి కె.నాగగణేష్ 571 మార్కులతో ద్వితీయస్థానంలో, వేలూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి టి.జనని 570 మార్కులతో మూడోస్థానంలో నిలిచారు.

సత్తాచాటిన ఏపీ గురుకుల పాఠశాల...

మండలంలోని రాజాపేట గ్రామంలో ఉన్న ఏపీ గురుకుల బాలుర పాఠశాల పదో తరగతి వందశాతం ఉత్తీర్ణతను సాధించింది. పాఠశాల నుంచి 33 మంది విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తీర్ణులైనట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ ఎన్ సుబ్రమణ్యం తెలిపారు. తమ విద్యాలయం విద్యార్థి కె.వెంకటేష్ 567 మార్కులతో టాపర్‌గా నిలవగా, వై.మోహన్ వెంకట తేజ 559 మార్కులతో ద్వితీయ స్థానం, ఎ.రాజు 552 మార్కులతో తృతీయస్థానంలో నిలిచారన్నారు.

మండల టాపర్‌గా గణపవరం విద్యార్థి

నాదెండ్ల: మండల పరిధిలోని 11 ప్రభుత్వ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు సత్తా చాటారు. 9 జిల్లా పరిషత్, నాదెండ్ల కేజీబీవీ, చిరుమామిళ్ళ ఏపీ మోడల్ పాఠశాలకు చెందిన 634 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 557 మంది (88 శాతం) ఉత్తీర్ణత సాధించారు. చిరుమామిళ్ళ నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 61 మందికి గాను నూరు శాతం ఉత్తీర్ణులయ్యారు. సాతులూరులో 74 శాతం, కనపర్రులో 89 శాతం, తూబాడు 80 శాతం, సంకురాత్రిపాడు 89 శాతం, నాదెండ్ల 94 శాతం, అమీన్ సాహెబ్‌పాలెం 89 శాతం, గణపవరం 84 శాతం, ఎండుగుంపాలెం 80 శాతం, ఏపీ మోడల్ పాఠశాల 97 శాతం, కేజీబీవీ 97 శాతం ఫలితాలు సాధించారు. గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వజ్రాల కార్తీక్ రెడ్డి 585 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచాడు.

ద్వితీయ స్థానంలో ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థిని గాయత్రీ సంజీవని 580, మూడో స్థానంలో సాతులూరు జెడ్పీహైస్కూలు విద్యార్థిని బి.అలేఖ్య 569, చిరుమామిళ్ళ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని షేక్ హుస్సేన్‌బీ 569 మార్కులు సాధించారు.

నామినేషన్ల కార్యక్రమమే గెలుపునకు ధీమా కావాలి

- 24న నామినేషన్ల దాఖలుకు వేలాదిగా తరలిరండి
- నామినేషన్ల సన్నాహక కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి పిలుపు

నరసరావుపేట: వైఎస్సార్ సీపీ అభ్యర్థులు వేసే నామినేషన్ల కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి తమ విజయానికి నాంది పలకాలని అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపు ఇచ్చారు. సోమవారం వినుకొండ రోడ్డులోని వీవీఆర్ గ్రాండ్ కల్యాణ మండపంలో జిల్లా కోశాధికారి ఎన్‌కే ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల నామినేషన్లు సన్నాహక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈనెల 24వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు రెడ్డినగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 40 వేల నుంచి 50 వేల మందితో బ్రహ్మాండమైన ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో నామినేషన్లు దాఖలు చేస్తామన్నారు. ఎన్నికలకు మరో 20 రోజులు మాత్రమే గడువు ఉన్నందున ప్రతి ఒక్కరూ కష్టపడి గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే అధికంగా వచ్చేవిధంగా కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు ఉద్బోధించారు. పచ్చమీడియా ప్రతి రోజూ ఎన్నివిషపు రాతలు రాస్తున్నా ఎవరికి ఓటు వేయాలనేది ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు.


హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

చరిత్రలో ఒక మైలు రాయిలా నిలవాలి

బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నామినేషన్ల దాఖలు చేసే కార్యక్రమం చరిత్రలో ఒక మైలు రాయిలా నిలిచేలా ఉండాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు గులాబ్ రసూల్ మాట్లాడుతూ నామినేషన్ల వేసే కార్యక్రమం విజయవంతంతోనే మనం గెలుస్తున్నామనే వాతావరణం ప్రజల్లో కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు వచ్చిన సర్వేలన్నీ ప్రజలు వైఎస్సార్ సీపీకే మళ్లీ పట్టం కట్టబోతున్నట్లుగా చెప్పాయన్నారు. పట్టణ కన్వీనర్ ఎస్.ఎ. హనీఫ్ , సీనియర్ నాయకుడు డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊర భాస్కరరావు, రొంపిచర్ల జెడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబులురెడ్డి, ముదిరాజు, గిరిజన, మాదిగ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఇయం.స్వామి, పాలపర్తి వెంకటేశ్వరరావు, కందుల ఎజ్రా, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం ఖాజావలి, మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాదర్ బాష, వడ్డెర సంక్షేమ బోర్డు జిల్లా సభ్యుడు వేముల శివ, 8వ వార్డు ఇన్‌చార్జి షేక్ కరిముల్లా, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి ప్రసంగించారు. కనీస వేతన చట్టం అమలు జిల్లా బోర్డు సభ్యుడు రామిశెట్టి కొండ, పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్‌బాష, వెండి, బంగారు వర్తకుల సంఘ పట్టణ కార్యదర్శి కాపులపల్లి ఆదిరెడ్డి, సురేంద్ర పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ పి.అనీల్‌కుమార్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలను గెలిపించాలని కోరుతూ పలువురు డాక్టర్లు సోమవారం పట్టణంలోని అరండల్‌పేట 18వ వార్డులో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందజేసి అభ్యర్థులకు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో డాక్టర్లు పాలూరి శ్రీనివాసరెడ్డి, పేరం రాజనందరెడ్డినవ్వులూరి క్రాంతి కుమార్‌రెడ్డి, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.